


# కరపత్రం

SINCE 2014

బుధవారం మార్చి 05 2025 సంపుటి :0 సంచిక : 142 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు..

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




హైదరాబాద్: ఆర్టీసీ అద్దె బస్సులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయిస్తూ ప్రభుత్వం మంగళవారం(మార్చి 4, 2025) ఉత్తర్వులు జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సంఘాలకు బస్సులు కేటాయిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. త్వరలో మిగిలిన సంఘాలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బస్సుల కొనుగోలుకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయింది. టీజీఎస్ఆర్టీసీ ఒక్కో బస్సుకు 77,220 రూపాయల అద్దె చెల్లించనుంది. మన దేశంలోనే తొలిసారి మహిళా సంఘాలకు అద్దె RTC బస్సులు కేటాయించడం గమనార్హం. తొలి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించనున్నారు.
సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్ నగర్, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్? సొంత జిల్లా కరీంనగర్?లను ఎంపిక చేశారు. మొదటి విడతలో 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాటి నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.
ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు తదితర అంశాలన్నింటితో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి అధికారులు సమర్పించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు తుది నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ ఉంది. ఈ క్రమంలో మహిళా సంఘాలకు ఉపాధి కల్పించడంతోపాటు వారు కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్టీసీ నిర్ణయించింది.



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం.. సహాయక చర్యల్లో కీలక పురోగతి

దోమలపెంట: నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ వద్ద సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. ఇటీవల 14వ కిలోమీటరు వద్ద సొరంగం పైకప్పు ఒక్కసారిగా కూలిన ఘటనలో 8 మంది సిబ్బంది అందులో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన 11 రోజులకు టన్నెల్‌లోని కన్వేయర్ బెల్ట్‌ను సాంకేతిక సిబ్బంది పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్ట్ పనిచేస్తుండటంతో బురద, మట్టి తొలగింపు పనులు వేగవంతం కానున్నాయి.

2లో

## 2025 మార్చి 22లోపు సమాధానం చెప్పండి.. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో కీలక పరిణామం



2లో

## ఢిల్లీలో బిజిబిజీగా సీఎం రేవంత్

2లో



## భారత్ ఉత్పత్తిదారుల దేశంగా ఉండాలి..

### పెట్టుబడిదారుల దేశంగా కాదు: మీనాక్షి నటరాజన్



హైదరాబాద్: ప్రజాస్వామ్యంలో ఎవరైనా తమ సమస్యలపై ప్రభుత్వాలను, పాలకులను ప్రశ్నించే హక్కు ఉందని.. ఇందుకోసం ప్రత్యేక అనుమతులు అవసరం లేదని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. మంగళవారం (మార్చి 4) హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్?లో ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మహా సభలకు మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ ఉద్యమకారురాలు మేధాపాట్కర్ లాంటి వారు మూసీ నది పరివాహక ప్రాంతంలో పర్యటించడానికి వెళ్తే పోలీసులు అడ్డుకున్నారు.

2 లో



## కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయండి : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ : ఈ నెల 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ ఎమ్మెల్సీ కవిత శుభాకాంక్షలు తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో, ఆత్మవిశ్వాసంతో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని కవిత కోరుకున్నారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులకు కవిత ఆల్ ది బెస్ట్ చెప్పారు.

2 లో

## ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ విషెస్ చెప్పిన కేటీఆర్

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు రేపట్నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఇంటర్ ఎగ్జామ్స్‌కు ప్రిపేరవుతున్న విద్యార్థులందరికీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బెస్ట్ విషెస్ చెప్పారు. పేజి 2లో



## దక్షిణాదిలో ఒక్క పార్లమెంటు సీటు కూడా తగ్గదు..

### అని మోదీ చెప్పారు : ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్: దక్షిణాదిలో ఒక్క పార్లమెంట్ సీటు కూడా తగ్గదని ప్రధాని మోదీ చెప్పారని భాజపా రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ తెలిపారు. జన గణన చేసిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ ఖరారు చేస్తారని వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎంపీ లక్ష్మణ్ మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. " 2011తో పోలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో జనాభా తగ్గింది. జనాభా తగ్గినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ సీట్లు తగ్గవు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో 153 సీట్లు తెలంగాణలో పెంచాలని పెట్టారు. పేజి 2లో

## ఈ నెల 6న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్: ఈ నెల 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. పలు ప్రాజెక్టులపై చర్చించారు. వాటిపై కూడా కేబినెట్‌లో




## కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై హైకోర్టులో పిటిషన్!

2 లో

భారాస అధినేత, ఎమ్మెల్యే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.



# సంపాదకీయం

## హిందీ ఆధిపత్యం దేశ భవితవ్యానికి చేటు

బహుశా, ఒక ముఖ్యమంత్రి రాసిన చాలా అసాధారణ లేఖ అది. సమస్త భారతీయులను ఉద్దేశించి రాసిన బహిరంగ లేఖ అది. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసిన ఆ లేఖకు వెన్వెంటనే వేలాది ప్రతిస్పందనలు వచ్చాయి. ఆ లేఖ రాసింది తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్.కె.స్టాలిన్. 'ఇతర రాష్ట్రాలకు చెందిన నా ప్రియమైన సోదరీ సోదరుల్లారా' అంటూ ప్రారంభమైన ఆ లేఖ ఇలా కొనసాగింది: ఎన్ని ఇతర భారతీయ భాషలను హిందీ ఇప్పటివరకు కబళించిందో తెలిస్తే మీరు ఆశ్చర్యపోరూ? భోజ్‌పురి, మైథిలి, గఢ్వాలి, అవధి, బ్రజ్, కుమౌనితో సహా 19 భాషలు మాయమైపోయాయి. ఇంకా మరిన్ని భాషలు అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ఆరాటపడుతున్నాయి. ఏకరూప హిందీకి గుర్తింపు తీసుకువచ్చేందుకు చూపుతున్న పట్టుదల పురాతన మాతృభాషలను హరించివేసింది ఉత్తరప్రదేశ్, బిహార్‌లు హిందీ భాష మాట్లాడే ప్రాంతాల నడిబొడ్డు రాష్ట్రాలు కానేకావు. ఆ రాష్ట్రాల ప్రజానీకం అసలు భాషలు ఇప్పుడు గతకాలం అవశేషాలు. చరిత్ర గురించిన అవగాహన ఉన్నవారికి ఇదంతా ఎక్కడకు దారితీస్తుందో తెలుసు. అవును ఇది ఎక్కడ ముగుస్తుందో మాకు తెలుసు కనుకనే హిందీ ప్రాబల్యాన్ని తమిళనాడు ప్రతిఘటిస్తోంది'.'ఏకరూప హిందీకి గుర్తింపునకు వ్యతిరేకంగా స్టాలిన్ ఆక్షేపిస్తున్న సమయంలోనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెన్నైలో ఉన్నారు. ప్రణాళికా బద్ధంగా నియోజకవర్గాల పునర్విభజన అనంతరం తమిళనాడు ఒక్క పార్లమెంటరీ స్థానాన్ని కోల్పోకుండా ఉండేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాగ్రత్త వహిస్తారని రాష్ట్ర ప్రజలకు అమిత్ షా హామీ ఇచ్చారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన అనంతరం తమిళనాడుకు కేటాయించే సీట్ల సంఖ్య తగ్గదనే విషయమై అమిత్ షా ఎటువంటి హామీ ఇవ్వలేదు. ప్రస్తుత సీట్ల సంఖ్య కేటాయింపు జరిగినప్పుడు భారతదేశ జనాభా వృద్ధి రేట్లు భిన్నంగా ఉన్నాయి. ఉత్తర భారతావని రాష్ట్రాలలో జనాభా పెరుగుదల చాలా హెచ్చు స్థాయిలో ఉన్నది. తత్కారణంగా ఉత్తరప్రదేశ్‌లో ఇప్పుడు ఒక నియోజక వర్గంలో 30 లక్షల మంది జనాభా ఉండగా తమిళనాడులో ఆ సంఖ్య ఇంచుమించు 18లక్షలుగా ఉన్నది. జనాభా సంఖ్య ఆధారంగా కొత్త లోక్‌సభ సీట్లు నిర్ణయించడం జరిగితే తమిళనాడు లోక్‌సభ సీట్ల సంఖ్య తగ్గిపోయే అవకాశమున్నది. ఉత్తరప్రదేశ్‌లో వాటి సంఖ్య పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం లోక్‌సభలో సీట్ల సంఖ్య 753కు పెరిగితే ఇప్పటికే అత్యధిక ఎంపీలను పంపుతున్న ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాల సంఖ్య 80 నుంచి 128కి పెరిగే అవకాశం తప్పకుండా ఉన్నది.దీనివల్ల ఉత్తర దక్షిణ భారతదేశాల మధ్య రాజకీయ సమతౌల్యతకు వాటిల్లేదేమిటో స్పష్టమే. హిందీ భాష మాట్లాడే ప్రాంతాల నడిబొడ్డు రాష్ట్రాలలో దక్షిణాది రాష్ట్రాలలో కంటే లోక్‌సభ సీట్ల సంఖ్య పెరుగుతుంది.. దీని పర్యవసానమేమిటంటే జాతీయ రాజకీయాలపై ఉత్తరాది ప్రాబల్యం బాగా పెరిగిపోతుంది. హిందీ రాష్ట్రాలను పరిపాలించే రాజకీయ పక్షాలే జాతీయ రాజకీయాలలో ప్రాధాన్యం పొందుతాయి. జాతీయ రాజకీయాలలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావ ప్రాబల్యాలు గణనీయంగా తగ్గిపోతాయి.ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య రాజకీయ సమతౌల్యత ఇలా తలకిందులు కావడం సరికాని ఆలోచనగా భారతీయ జనతా పార్టీ భావించడం లేదు. ఉత్తర భారతావనిలో లోక్‌సభ సీట్ల సంఖ్య పెరుగుదల ఏ స్థాయిలో ఉన్నా బాగా లబ్ధి పొందేది బీజేపీనే. దేశ రాజకీయాలపై తిరుగులేని పట్టుకు హిందీ రాష్ట్రాలలో ఆధిక్యత ఆ పార్టీకి ఎంతైనా అవసరం. అందుకు ఆ పార్టీకి లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన తోడ్పడనున్నది. ఈ కారణంగానే స్టాలిన్, ఇతర దక్షిణాది నాయకులు హిందీ ప్రాబల్యం, జాతీయ రాజకీయాలలో ఉత్తరాది పెత్తనం విషయమై అమితంగా కలవరపడుతున్నారు.సకల రంగాలలో విజయాల మీద విజయాలు సాధిస్తూ పురోగమిస్తున్న కారణంగా దక్షిణాది రాష్ట్రాలను నియోజకవర్గాల పునర్విభజన తదితర చర్యలతో శిక్షిస్తున్నారని స్టాలిన్, ఇతర దక్షిణాది నాయకులు వాదిస్తున్నారు. నిజమే. ఆర్థికాభివృద్ధిలో దక్షిణ భారతావని ఉత్తర భారత రాష్ట్రాల కంటే బాగా ముందంజలో ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో అక్షరాస్యత రేటు 68శాతం కాగా కేరళలో అది 94శాతంగా ఉన్నది. ఆర్థికాభివృద్ధిలోనూ ఆ రెండు రాష్ట్రాల మధ్య ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. చాలా సంవత్సరాల క్రితం, సామాజిక మాధ్యమాలు రంగంలోకి రాక ముందు దక్షిణాది రాష్ట్రాల వృద్ధిరేట్లను టీవీ మోహన్ దాస్ పాయ్ గణించారు. ఆ వృద్ధి రేట్లు ఆసియన్ టైగర్స్‌గా సుప్రసిద్ధమైన సింగపూర్, దక్షిణ కొరియా మొదలైన ఆగ్నేయాసియా దేశాల వృద్ధిరేట్లతో సమానస్థాయిలో ఉన్నాయి. జనాభా పెరుగుదల విషయంలోనూ ఇటువంటి వ్యత్యాసమున్నది. ఉత్తరాది, దక్షిణాది లోక్‌సభ నియోజకవర్గాల పరిమాణాలలో వ్యత్యాసానికి ప్రధాన కారణం జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు సంపూర్ణ ఫలితాలు సాధించడమే అన్నది స్పష్టం. హిందీయేతర రాష్ట్రాలలో ఇప్పుడు జనాభా రేట్లు, మరణాల రేట్ల కంటే తక్కువగా ఉన్నాయి. 1960, 70ల్లో అనియంత్రిత జనాభా పెరుగుదల విషయమై వ్యక్తమైన భయాందోళనలు నిరాధారమైనవని రుజువయింది. ఇందుకు ప్రధాన కారణం హిందీ భాషా యేతర రాష్ట్రాలు జనాభా నియంత్రణలో సంపూర్ణంగా విజయవంతమవడమేనని చెప్పక తప్పదు.చాలా మంది దక్షిణ భారతీయులు భావిస్తున్న, అయితే తప్పనిసరిగా బయటకు చెప్పని విషయాలనే స్టాలిన్ బహిరంగ లేఖ వ్యక్తం చేసింది. హిందీ రాష్ట్రాల వైఫల్యాల కారణంగా దక్షిణాది రాష్ట్రాలు మరింతగా ముందుకు సాగకుండా ఎంతకాలం నిలువరిస్తారు? భారతదేశ రాజకీయాలపై అన్నిటా వెనుకబడిన రాష్ట్రాలే ప్రభావ ప్రాబల్యాలు నెరపేందుకు అవకాశం కల్పిచడం దేశ శ్రేయస్సుకు మేలు చేస్తుందా? మనది ప్రజాస్వామిక సమాజం మాత్రమే కాకుండా ఒక సమాఖ్య పాలనా వ్యవస్థ కూడా. దేశం మరింతగా పురోగమించాలంటే రాష్ట్రాల హక్కులను గౌరవించాలి. దేశాన్ని ప్రగతిపథంలో నిరంతరం ముందుకు తీసుకు వెళుతున్న రాష్ట్రాలను స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం శిక్షించడం దేశానికి ఏ విధంగా మేలు చేస్తుంది? దక్షిణ భారతదేశ ప్రజల మనస్సుల్లో సుడులు తిరుగుతున్న ప్రశ్నలివి.ఇటువంటి నిరసన భావాల నుంచే హిందీ భాషపై మళ్లీ చర్చ ప్రారంభమయింది. దేశ ప్రజలకు స్టాలిన్ బహిరంగ లేఖే అందుకు తార్కాణం. హిందీ వ్యతిరేకత ద్రవిడ ఉద్యమంలో ఒక ప్రధాన భాగంగా ఉందన్న వ్తావాన్ని మనం దాదాపుగా మరచిపోయాము. తమిళ ప్రజల సాంస్కృతిక స్వాభిమానం, దక్షిణ భారతావని ప్రాంతీయ మనోభావాలను గుర్తించి గౌరవించిన మన జాతీయ నాయకులు హిందీ వ్యతిరేకతను రూపుమాపేందుకు విశేషంగా దోహదం చేశారు. హిందీ, ఇంగ్లీషును అధికార భాషలుగా నిరవధికంగా కొనసాగేందుకు హామీనిస్తూ 1967లో ఇందిరాగాంధీ ప్రభుత్వం అధికార భాషల చట్టాన్ని సవరించింది. 1965లో తమిళనాడులో హిందీ వ్యతిరేకత ఉద్యమం ఉధృతంగా జరిగిన ఫలితంగానే ఇందిరాగాంధీ చొరవతో ఆ చట్టాన్ని సవరించడం జరిగింది.స్టాలిన్ తన లేఖలో వ్యక్తం చేసిన అభిప్రాయాలు సమంజసమైనవని చరిత్ర చెప్పుతుంది. హిందీ సాపేక్షంగా ఒక కొత్త భాష. హిందీని సంస్కృతమయం చేసేందుకు బ్యూరాక్రాట్లు, రాజకీయవేత్తలు, పండితులు, ఆకాశవాణి విశేషంగా దోహదం చేశాయి. హిందీ మాత్రమే 'జాతీయ' భాష అని ఆ భాషాభిమానులు వాదించడం కద్దు. అయితే ఇది తప్పుడు భావన. ఇంగ్లీషు అనుసంధాన భాషగా ఉపయోగపడడమే కాకుండా సాఫ్ట్‌వేర్ మొదలైన అంతర్జాతీయ వ్యాపార వాణిజ్యాలలో ఇతర ఆసియా దేశాల కంటే మనకు స్పష్టమైన ఆధిక్యతను, అనేక ప్రయోజనాలను సమకూరుస్తోంది.దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దడానికి ఆరాటపడుతున్నవారు దేశవ్యాప్తంగా హిందీ వ్యాప్తిచెందుతున్న వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. అయితే హిందీ భాషా రాష్ట్రాల సంకుచిత రాజకీయవేత్తలు, హిందీ భాషా దురభిమానుల కారణంగా హిందీ దేశ ప్రజలకు సుపరిచితం కావడం లేదు. సినిమా, టీవీ, స్ట్రీమింగ్, సంగీతం మొదలైన వాటి ఆలంబనతో ఆ భాష వ్యాప్తి చెందుతోంది. దక్షిణ భారతీయులు హిందీ భాషను మాట్లాడాలని డిమాండ్ చేస్తున్న వారు అదే సమయంలో బాలీవుడ్ (ఉర్దూవుడ్ అని వారే అగౌరవంగా మాట్లాడడం కద్దు) ప్రభావాన్ని తేలిగ్గా తీసిపారేస్తున్నారు.

## 2025 మార్చి 22లోపు సమాధానం చెప్పండి..

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి

2025 మార్చి 22లోపు సమాధానం చెప్పండి.. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో కీలక పరిణామం

న్యూఢిల్లీ: ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు, అసెంబ్లీ కార్యదర్శి, ఎన్నికల కమిషన్?కు, తెలంగాణ ప్రభుత్వానికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 2025, మార్చి 22 కల్లా నోటీసులకు రిప్లై ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అనంతరం 2025, మార్చి 25వ తేదీకి ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు విచారణ వాయిదా వేసింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారం (మార్చి 4) సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయి కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవడానికి రీజనబుల్ టైమ్ అంటే వాళ్ల పదవి కాలం ముగిసే వరకా.. ఇలా అయితే ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి.. అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో చెప్పండని ప్రతివాదులను ప్రశ్నించారు. ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డెడ్ అనే తీరు సరికాదని జస్టిస్ బీఆర్ గవాయి అసహనం వ్యక్తం చేశారు.

కాగా, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీ ఫామ్‌పై గెలిచిన 10 ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ నేతల పిటిషన్‌ను విచారించిన హైకోర్ట్ సింగిల్ బెంచ్.. ఆ 10 మంది ఎమ్మెల్యేలపై నిర్ణీత సమయంలోగా అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్ట్ సింగిల్ బెంచ్ తీర్పును అసెంబ్లీ సెక్రెటరీ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు.

ఈ పిటిషన్‌ను విచారించిన డివిజన్ బెంచ్.. ఫిరాయింపు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించేందుకు ఎంత సమయం తీసుకోవాలో స్పీకర్ నిర్ణయం తీసుకోవచ్చని తీర్పు వెలువరించింది. అయితే, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంలో స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ నేతల పిటిషన్‌పై మంగళవారం (మార్చి 4) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

## కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయండి : ఎమ్మెల్సీ కవిత

మొదటిపేజీ తరువాయి



ఇంటర్ వార్షిక పరీక్షలకు ఉదయం 8:45 గంటలలోపు వస్తేనే అనుమతిస్తామన్న నిబంధన పెట్టినా.. 9:05 గంటల వరకు వచ్చిన విద్యార్థులను సైతం పరీక్షకు అనుమతించనున్నట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య వెల్లడించారు. ఈ సారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతిస్తామని పేర్కొన్నారు. అయితే ఉదయం 8:45 గంటల వరకు వచ్చిన వారిని మాత్రమే అనుమతిస్తామని హాల్‌టికెట్లపై ముద్రించిన మాట వాస్తవమేనని, విద్యార్థులు త్వరగా పరీక్షాకేంద్రాలకు వస్తే టెన్షన్‌కు గురవకుండా పరీక్షరాస్తారన్న ఆలోచనతో అలా ముద్రించామని తెలిపారు.

## దక్షిణాదిలో ఒక్క పార్లమెంటు సీటు కూడా తగ్గదు..

మొదటిపేజీ తరువాయి

దక్షిణాది వ్యక్తికి జాతీయ అధ్యక్ష పదవి అని ఎక్కడా చర్చలేదు. 11 రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాం.. త్వరలోనే అన్ని రాష్ట్రాలకు ప్రకటిస్తాం. డీపీఆర్ సర్వే సక్రమంగా చేయకపోతే ట్రిపుల్ ఆర్ వెనుకకు వెళ్తుంది. భారాస చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తే ఎట్లా? బీసీల్లో 10శాతం ముస్లింలను కలపకపోతే ఆమోదిస్తాం. కులగణన తప్పుల తడకగా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు. భాజపా బలం పెరుగుతుందని రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుంది. ఆయనే మిగతా నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నాం. సీఎం మార్పు అనేది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం. జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతోంది.. ఇప్పటికే రెండు మూడు సమావేశాలు జరిగాయి. కుల గణన చేపట్టి రేవంత్ రెడ్డి ఏ ఒక్కరిని సంతృప్తి పరచలేదు" అని లక్ష్మణ్ అన్నారు.

## 'నా వల్లే లాలూ రాజకీయాల్లో ఎదిగారు' - నీతీశ



ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలో తన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అతనిపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో బిహార్‌లో అభివృద్ధి ఏమీ జరగలేదని, తన హయాంలోనే జరిగిందన్నారు. ఈ సందర్భంగా తన వల్లే లాలూ ప్రసాద్ యాదవ్ రాజకీయాల్లో ఎదిగారని వ్యాఖ్యానించారు.

"గతంలో బిహార్‌లో పరిస్థితి ఎలా ఉండేదో గుర్తుందా? సాయంత్రం అయ్యిందంటే ఎవ్వరూ బయటకు వచ్చేవారు కాదు. నీవు చిన్నపిల్లాడివి. వెళ్లి ప్రజలను అడుగు. మీ నాన్న ఈ స్థాయిలో ఉన్నాడంటే అది నా వల్లే. లాలూకు ఎందుకు అండగా నిలుస్తున్నారని మీ సొంత మనుషులే అడిగారు. అయినప్పటికీ.. మద్దతు ఇచ్చా' అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు.

బడ్జెట్ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన తేజస్వీ యాదవ్.. రాష్ట్రంలో అభివృద్ధి గురించి మాట్లాడారు. ఆదాయం లేనప్పటికీ బడ్జెట్ పెరుగుతూ పోతుండటంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను అబద్ధాల పుట్ట అని ఆరోపించారు. తన తండ్రి లాలూ ప్రసాద్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో మాత్రం అన్నీ తప్పుడు లెక్కలేనని విమర్శించారు. ముఖ్యమంత్రి నీతీశ్ అసెంబ్లీలో ప్రసంగిస్తున్న సమయంలో తేజస్వీ అడ్డుకునే ప్రయత్నం చేయగా.. తేజస్వీపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## రాష్ట్రాల వైఫల్యం వల్లే ఔషధ ధరలు పెరిగాయి: సుప్రీంకోర్టు

ఢిల్లీ: అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రైవేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారిందని వ్యాఖ్యానించింది. ప్రైవేటు ఆస్పత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో కూడిన మందులను కొనుగోలు చేయిస్తున్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై తాజాగా సుప్రీంలో విచారణ జరిగింది.

తమ ఫార్మసీల నుంచే ఔషధాలు కొనుగోలు చేయాలని రోగులను బలవంతం చేయకుండా ప్రైవేటు ఆసుపత్రులకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. నియంత్రణ చర్యలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దానివల్ల రోగులు దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. పిటిషనర్ వాదనతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే చోట తక్కువ ధరకు లభిస్తున్నప్పుడు, దానిని తమ ఫార్మసీలోనే కొనుగోలు చేయాలని ప్రైవేటు ఆసుపత్రులు బలవంతం చేయకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ముఖ్యంగా సమాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార ఔషధాలు అందుబాటు ధరల్లో లభించడం కష్టమైపోయిందని వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడీకి గురికాకుండా రక్షించేందుకు తగిన మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది.

ప్రాథమిక హక్కులు వద్దించిన విస్తరి కాదు

ఇదే విషయమై గతంలో సుప్రీంకోర్టు రాష్ట్రాలకు నోటీసులు ఇచ్చింది. వాటికి ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బిహార్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ధరల నియంత్రణ ఆదేశాలపైనే తాము ఆధారపడతామని పేర్కొన్నాయి. అత్యవసర ఔషధాలు అందుబాటు రేటులో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలను నిర్ణయించినట్లు తెలిపాయి. ఆసుపత్రిలోని ఫార్మసీలోని మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏదీ లేదని కేంద్రం కోర్టుకు సమాధానమచ్చింది.

## ఢిల్లీలో బిజీబిజీగా సీఎం రేవంత్ ..కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో ముగిసిన భేటీ

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడుపుతున్నారు. కేంద్రమంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. మార్చి 4న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయ్యారు. సీఎం రేవంత్ తో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రహ్లాద్ జోషితో దాదాపు అరగంట పాటు భేటీ అయ్యారు. తెలంగాణలో ఇస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, ధాన్యం సేకరణపై కేంద్రమంత్రితో చర్చించారు. ప్రహ్లాద్ జోషి ఇతర కార్యక్రమాలపై బయటకు వెళ్లడంతో రేవంత్ సమావేశాన్ని త్వరగా ముగించారు. ఇవాళ(మార్చి 4) మధ్యాహ్నం మరోసారి భేటీ కానున్నారు.

మార్చి 3న కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు రేవంత్ కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే.. కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కోరారు. గోదావరికి సంబంధించి నికర జలాల్లో తెలంగాణ వాటా తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని తేల్చి చెప్పారు.

పునర్విభజన చట్టానికి విరుద్ధంగా ఏపీ ప్రాజెక్ట్?

ఏపీ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఏపీ సర్కారు గోదావరి %–% –బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్? కంప్లయింట్? చేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీల నుంచి ఎలాంటి అనుమతి పొందలేదని చెప్పారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని రేవంత్? కోరారు.

## భారత్ ఉత్పత్తిదారుల దేశంగా ఉండాలి..

మొదటిపేజీ తరువాయి

పోలీసులు అలా అడ్డుకోవడం సరికాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలతో మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ఉద్యమాల్లో నేను మేధా పాట్కర్ లాంటి వారి నుంచి స్ఫూర్తి పొంది ప్రజా ఉద్యమాలు, రాజకీయాల్లోకి వచ్చి పని చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నలు లేవనేత్తే హక్కులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ వ్యవస్థ రాజ్యమేలుతోందని.. కానీ గాంధీ కోరుకున్న దేశంగా భారత్ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. భారత్ ఉత్పత్తిదారుల దేశంగా ఉండాలి కానీ.. ప్రస్తుతం పెట్టుబడిదారుల దేశంగా ఉందని.. ఈ పద్ధతి మారాలని అన్నారు.

అందుకోసం నేను కాంగ్రెస్ పార్టీ తరుపున కృషి చేస్తానన్నారు. దేశంలో కోటీశ్వరుడు, సామాన్యులు ఒకే టాక్స్ కడుతున్నారు. అంబానీ, అదానీ, చివరకు పాల పాకెట్ కొనుకునే సామాన్యులు సమానంగా టాక్స్?లు కడుతున్నారు.. ఈ విధానాలు మారాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు పరిమితమైన అధికారులతో ఎన్నుకున్నారు.. కానీ ప్రభుత్వాలు రాజులుగా వ్యవహరించకూడదని సూచించారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం.. సహాయక చర్యల్లో కీలక పురోగతి

మొదటిపేజీ తరువాయి

200 అడుగులు పేరుకుపోయిన మట్టి, బురద, రాళ్లు, సెగ్మెంట్, టీబీఎం శిథిలాలు ఉండటంతో ఇప్పటి వరకు ఆ 8మంది జాడ గుర్తించలేకపోయారు. దాదాపు 6 వేల క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించాల్సి ఉందని అధికారులు అంచనా వేశారు.

## కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై హైకోర్టులో పిటిషన్!

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భారాస అధినేత, ఎమ్మెల్యే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విజయ్‌పాల్‌రెడ్డి వేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై కోర్టులో విచారణ జరిగింది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలను లేవనెత్తాల్సిన బాధ్యత ఆయనపై ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కొన్ని నెలలుగా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడం లేదని, ఇలా సమావేశాలకు హాజరు కాకుంటే చట్టప్రకారం అనర్హుడిగా ప్రకటించవచ్చన్నారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలని ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. కాగా.. ఈ వ్యాజ్యంలో జోక్యం చేసుకోవడానికి కోర్టు పరిధి ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిల్‌కు అర్హత లేదని శాసనసభ వ్యవహారాల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, కోర్టులు జోక్యం చేసుకోవచ్చని.. ఈ మేరకు వాదనలు వినిపించడానికి గడువు కావాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరడంతో.. విచారణను కోర్టు 2 వారాలకు వాయిదా వేసింది.

## ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ విషెస్ చెప్పిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా ఉంటూ మీ వంతు కృషి చేయండి అని కేటీఆర్ సూచించారు. మీ కష్టానికి తప్పకుండా అద్భుతమైన ఫలితాలు వస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు ఉదయం 8:45 గంటలలోపు వస్తేనే అనుమతిస్తామన్న నిబంధన పెట్టినా.. 9:05 గంటల వరకు వచ్చిన విద్యార్థులను సైతం పరీక్షకు అనుమతించనున్నట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య వెల్లడించారు. ఈ సారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతిస్తామని పేర్కొన్నారు. అయితే ఉదయం 8:45 గంటల వరకు వచ్చిన వారిని మాత్రమే అనుమతిస్తామని హాల్‌టికెట్లపై ముద్రించిన మాట వాస్తవమేనని, విద్యార్థులు త్వరగా పరీక్షాకేంద్రాలకు వస్తే టెన్షన్‌కు గురవకుండా పరీక్షరాస్తారన్న ఆలోచనతో అలా ముద్రించామని తెలిపారు.

# సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయాన్ని సందర్శించిన కోరుట్ల ఎం.ఎల్.ఎ కల్వకుంట్ల సంజయ్

ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

**– సి.ప్రభాకర్ గ్రంథాలయాన్ని సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే**





కోరుట్ల పట్టణంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయాన్ని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నిన్నటి రోజున సందర్శించారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉచితంగా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లో డీఎస్సీ పరీక్షలకు చదువుకుంటూ ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడారు.ఎక్కువ శాతం మహిళలు ఈ పోటీ పరీక్షలలో ఉన్నారని వారికి తన వంతు సహాయంగా పుస్తకాలు అందిస్తామని వివరించారు.ఇదివరకు ఈ గ్రంథాలయంలో చదివి, ఎంట్రన్స్ పరీక్షలలో పోటీపడి 18 మంది ఉద్యోగాలు సాధించారని సిపిఐ నాయకుడు శ్రీ చెన్న విశ్వనాథం ఎమ్మెల్యేకు వివరించారు.అక్కడ ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మీరు కూడా శ్రద్ధగా, మంచిగా చదువుకొని లక్ష్యాన్ని సాధించాలని అన్నారు.తదుపరి గ్రంథాలలో ఉన్నటువంటి అన్ని రకాల పుస్తకాలు,దినపత్రికలు, వార్తా పత్రికలు, విజ్ఞాన పత్రికలతో పాటు అనేక రకాలైనటువంటి పుస్తకాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఉచితంగా విద్యార్థులకు సేవలందిస్తున్న సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయ కమిటీని అభినందించారు తదుపరి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం గారితో పాటు, అధ్యక్షులు రాస భూమయ్య, ఉపాధ్యక్షులు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి గోడికే రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్నం రాధా, స్థానిక సర్పంచులు గోపం లక్ష్మీనారాయణ,అందె వంశీకృష్ణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గోదూర్ - వేంపెట్ మధ్య బిటి రోడ్డు మంజూరు చెయ్యాలి



ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదూర్ - వేంపెట్ గ్రామాల మధ్యన లింక్ రోడ్డు కు బిటి రోడ్డు మంజూరు చెయ్యాలని,మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు ను కలిసి, నర్సింగరావు ఆదేశాలమేరకు హైదరాబాద్ లోని పంచాయితీ రాజ్ చీఫ్ ఇంజినీర్ శ్రీ కనకారావు గారిని కలిసి వేంపేట్ - గోధూర్ బిటి రోడ్ మంజూరి కొరకు వినతిపత్రం అందచేశారు.ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సోమ ప్రభాకర్ ,మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్ల శేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల బీఎస్సీ కళాశాలను యూనివర్శిటీకి అనుబంధం చెయ్యండి

ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

**– తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీ అలుగు వర్షిణి గారిని కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గారు**



కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్ లో గల బీఎస్సి ప్రభుత్వ బాలికల వ్యవసాయ కళాశాలని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయానికి ఈ యొక్క కళాశాలను అనుబంధం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ గారు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీని కోరారు.ఇటీవల కళాశాల విద్యార్థులు రోడ్డుపై బైఠాయించిన విషయాన్ని సెక్రటరీ గారికి తెలియచేసారు.విద్యార్థులకు ప్రయోగశాల (ల్యాబ్) ఏర్పాటు మరియు మౌలిక సదుపాయాలు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు..తెలంగాణ సాంఘిక సంక్షేమ సంస్థల పరిధిలో ఉన్న కోరుట్ల మహిళ బీఎస్సి వ్యవసాయ కళాశాల..రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయంతో అనుబంధం..ప్రతిష్టాత్మక రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయంతో అనుబంధం చేయాలని కోరారు..ఈ అనుబంధం ద్వారా విద్యార్థులకు మెరుగైన వనరులు, అధ్యాపకులు మరియు పరిశోధన అవకాశాలకు అందిస్తుందని తెలిపారు..విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ఈ అనుబంధం ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు..మౌలిక సదుపాయాల అభివృద్ధి..సరిపోని కళాశాల పాఠశాల భవన సదుపాయాలు మరియు తీవ్రమైన మౌలిక సదుపాయాలు ఈ కళాశాల ఎదుర్కొంటుదని తెలిపారు....బాలికల విద్యార్థులకు ముఖ్యంగా ప్రత్యేక మరుగుదొడ్లు మరియు అదనపు గదుల వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవని వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని తెలిపారు.. ల్యాబ్ ప్రయోగశాల స్థాపన..వ్యవసాయ విద్యకు శిక్షణ మరియు ప్రయోగశాల అవసరం అయినప్పటికీ ఈ కళాశాలలో ప్రయోగశాల లేదని అత్యాధునిక పరికరాలతో ఆధునిక ప్రయోగశాల స్థాపనకు అవసరమైన నిధులను అందించాలని కోరారు..

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన నిఖిల్ భరత్ స్కూల్ పూర్వ విద్యార్థిని



ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణం లోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ పూర్వ విద్యార్థిని యం.ప్రీతి కి ఢిల్లీ లో నిర్వహించిన 76 వ స్వాతంత్ర్య వేడుకలో ఫోక్ డ్యాన్స్ ప్రదర్శనకు గాను "గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు" వచ్చింది. ప్రస్తుతము ఆమె హైదరాబాద్ లోని కస్తూర్బా డిగ్రీ మరియు పీజీ కాలేజ్ లో గ్రాడ్యుయేషన్ చదువుతోంది. చిన్నప్పటి నుండి నృత్యం,సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగి ఉన్న ప్రీతి అన్ని కల్చరల్ ప్రోగ్రామ్స్ లో పాల్గొని పాఠశాలలో మంచి గుర్తింపు తెచ్చుకున్నది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ బుంగ మహర్షి ప్రీతిని పాఠశాలకి ఆహ్వానించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతివిద్యార్థి ప్రీతిని ఆదర్శంగా తీసుకొని చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమంలో కూడా పాల్గొన్నప్పుడే విద్యార్థినీ విద్యార్థుల్లో సంపూర్ణ వికాసం ఏర్పడుతుందని అన్నారు. ప్రీతి భవిష్యత్తులో ఇంకా ఎన్నో పథకాలు.అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ప్రీతిని బాల్యం నుండి ప్రోత్సహించిన ఉపాధ్యాయులను మరియు వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయిని శ్రీమతి యం.అనిత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ మన్ ల సేవలు ప్రశంసనీయం

ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

**– ఎన్పీడీసీఎల్, ఎస్ఈ షాలియా నాయక్**
**– ఘనంగా లైన్ మన్ దివస్ వేడుకలు**





వినియోగదారుల సేవలో నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో లైన్ మెన్ ల పాత్ర ప్రశంసనీయమని జగిత్యాల ఎన్పీడీసీఎల్, ఎస్ఈ శాలిని నాయక్ పేర్కొన్నారు. లైన్ మన్ దివస్ సందర్భంగా మెట్టుపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ పురోభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు క్షేత్రస్థాయిలో లైన్ మెన్ లు అహోరాత్రులు శ్రమించి మంచి సేవలు అందిస్తున్నారని సిబ్బందిని కొనియాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లైన్ మెన్ లుపనికి ఉపక్రమించేటప్పుడు ముందస్తు రక్షణ చర్యలు గైకొనాలని, ప్రమాదాల నివారణకు పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలని సూచించారు.తద్వారా తనను తాను రక్షించుకుంటూ, ఇతరులను కూడా ప్రమాదాల బారి నుండి రక్షించవచ్చని పేర్కొన్నారు.డీఈ గంగారాం మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు, రంజాన్ తదితర ముఖ్యమైన సందర్భాల్లో అంతరయాలు లేని సరఫరా అందించుటకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగం, పరిశ్రమల కొరకు వేలాది కోట్ల విదేశీ పెట్టుబడులకు విద్యుత్ రంగంలో అద్భుతమైన మౌలిక వసతులు కారణమని అందుకు క్షేత్రస్థాయి సిబ్బంది అవిశ్రాంత కృషి కారణమని ఏడిఈ మనోహర్ తెలిపారు.కార్యక్రమ ప్రారంభానికి ముందు గతంలో విధుల్లో ఉండి అశువులు బాసిన లైన్ మెన్ లకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సేవలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ఎస్ఈ శాలియా నాయక్ మరియు డిఇ గంగారాం లు ప్రశంసా పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ లు రవి, అజయ్, సబ్ ఇంజనీర్లు రమేష్, అభినయ్, స్రవంతి వివిధ మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# పాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

కరపత్రం మెట్ పల్లి, మార్చి 4.

జగిత్యాల జిల్లామెట్ పల్లి మం. బండలింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం ని మంగళవారం జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూఈ పాస్ ద్వార మాత్రమే రైతులకు అమ్మకాలు జరపాలని సూచించారు.ఒక రైతుకు ఎన్ని యూరియా బస్తాలుఇస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు .ప్రవేట్ ఫర్టిలైజర్స్ ద్వారా ఎలా అమ్మకాలు జరుపుతున్నారు అని వివరాలు తెలుసుకున్నట్లు తెలిసింది .యూరియా బస్తాలు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మకాలు జరపాలని అధికారులకు తెలిపారు.స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకొవాలని పిఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేయాలని సూచించారు.పట్ట పాస్ ఎకరాలచొప్పునయూరియాఅమ్మకాలు చేపట్టాలని అన్నారు.కలెక్టర్ వెంట, డీఎస్ఒ, డిపిఓ మధన్ మోహన్ఎంపీడీవో సంబంధిత, అధికారులు పాల్గొన్నారు..

# పసుపుకు మద్దతు ధర ప్రకటించాలి రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతుల నిరసన

ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

**– నాఫెడ్ చే కొనుగోలు చేయించాలని డిమాండ్**



పసుపు పంటకు క్వింటాలు కనీస మద్దతు ధర రూ.15 వేలు మద్దతు ధర ప్రకటించాలని రైతు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు క్రయ, విక్రయాల తీరును పరిశీలించారు. పసుపుకు పలుకుతున్న ధరల తీరుపై నిరసన తెలిపారు. గిట్టుధర లభించక పసుపు పండించిన రైతుకు పంట కోసం పెట్టిన పెట్టుబడి వ్యయం కూడా నిండక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు బోర్డు వచ్చినప్పటికీ మద్దతు ధర ప్రకించకపోవడంతో రైతులకు మేలు జరగడం లేదన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో పసుపుకు కనీసం మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన డిక్లరేషనన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ట్రేడ్ లైసెన్స్ దారులు పెద్ద సంఖ్యలో మార్కెట్లో ఉన్నప్పటికీ కేవలం ఐదారుగురు మాత్రమే ఆన్లైన్ వేలంలో పాల్గొనడం బాధకరమని, పోటీ లేకపోవడంతో ఇష్టారీతిగా ధరలకు కొనుగోలు చేస్తుండటం వల్ల రైతుకు నష్టం జరుగుతుందన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మద్దతు ధరను ప్రకటించి నాఫేడ్చేత గాని, మార్క్ఫ్ గాని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మద్దతు ధరతో పసుపును కొనుగోలు చేయించి రైతులను ఆదుకోవాలని రైతు ఐక్యవేదిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేశ్ రెడ్డి, నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, మామిడి నారాయణరెడ్డి, మారు మురళీధర్ రెడ్డి, యాళ్ల తిరుపతిరెడ్డి, కాటిపెల్లి నాగేశ్ రెడ్డి, దుర్గప్రసాద్, రాజశేఖర్రెడ్డి, ఎలిసె గూడ పాపన్న, మల్కయ్య

# విద్యార్థులే అధ్యాపకులు

కరపత్రం నిజాంపేట్.04.03.25

నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో మంగళవారం నాడు "స్వపరిపాలన" దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతులకు వెళ్లి పాఠాలు బోధించారు. విద్యార్థులందరూ చాలా చక్కగా క్రమశిక్షణతో సమయపాలన పాటించి తమ విధులను నిర్వహించారు. తరగతి గదిలో పాఠాలు వినే తాము ఈరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు చెప్పడం వల్ల తమకు కలిగిన అనుభూతి మరువలేనిదని విద్యార్థులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రోజు టీచర్లు పాఠాలు చెబితే విద్యార్థుల అల్లరి వల్ల కలిగే అసౌకర్యాన్ని ఈ సందర్భంగా తాము ప్రత్యక్షంగా తెలుసుకున్నామన్నారు. భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తామన్నారు. ప్రతిభ చూపిన ఉపాధ్యాయ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీ సల్లారపు పద్మా రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. హెచ్ఎం గా మదీహ,డిఈవోగా రామ్ చరణ్, ఎంఈఓగా శశి కుమార్ వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా నాహేద, రాణా,సాదిక్ నరేందర్, రోహిత్ అరవింద్, రహీమ్, అజయ్,జిశాన్ లు వ్యవహరించారు.

# ఘనంగా భారతీయ భూ వైజ్ఞానిక సర్వే సంస్థ వార్షికోత్సవం




**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

భారతీయ భూవైజ్ఞానిక సర్వే సంస్థ (జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) 175వ వ్యవస్థాపక దినోత్సవం మార్చి 4న హైదరాబాద్‌లోని బండ్లగూడ - నాగోల్‌లోని జి.ఎస్.ఐ.టి.ఐ కార్యాలయంలోని ఎం.ఎస్. కృష్ణన్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. భారత ప్రభుత్వం, గనుల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ అయిన భారతీయ భూ వైజ్ఞానిక సర్వే సంస్థ (జి.ఎస్.ఐ) 1851లో స్థాపించారు. 175వ సంవత్సరంలో అడుగుపెడుతున్న ఈ సంస్థ ప్రపంచంలోనే రెండవ అతి పురాతన అతిపెద్ద భువైజ్ఞానిక సర్వే సంస్థ. దేశవ్యాప్తంగా భూవైజ్ఞానిక సర్వేలను నిర్వహించింది.హైదరాబాద్‌లోని సదరన్ రీజియన్ జి.ఎస్.ఐ అదనపు డైరెక్టర్ జనరల్ హెచ్.ఓ.డి. శ్రీ ఎస్.డి. పట్నాజే, జి.ఎస్.ఐ సీనియర్ అధికారులతో కలిసి హైదరాబాద్‌లోని జి.ఎస్.ఐ.టి.ఐ. లోని ఎం.ఎస్. కృష్ణన్ ఆడిటోరియంలో దీపం వెలిగించడం ద్వారా వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ ఆచారం 175వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల ప్రారంభోత్సవానికి ప్రతీక. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎం. రామకృష్ణన్, సీనియర్ డి.డి.జి. (రిటైర్డ్.) & ముఖ్య అతిథి డా. ఎన్.కుటుంబరావు, డి.జి(రిటైర్డ్) శ్రీ ఎం.రాజు, డి.జి. (రిటైర్డ్) శ్రీ కె.శశాంక పాల్గొన్నారు.

# కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలుపు ..
# టీచర్లకు, మోదీకి అంకితం : బండి సంజయ్



**- టీచర్ల సమస్యల పరిష్కారమే నా ఎజెండా: మల్క కొమరయ్య**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

కరీంనగర్’ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్యను గెలిపించి ఉపాధ్యాయులు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ తీర్పు టీచర్లకు, ప్రధాని మోదీకి అంకితమని చెప్పారు. టీచర్ ఎమ్మెల్సీగా భారీ విజయం సాధించి గెలుపు పత్రాన్ని అందుకున్న మల్క కొమరయ్యను కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్ద బండి సంజయ్ సోమవారం అభినందించారు. అనంతరం మల్క కొమరయ్య, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్ రావుతో కలిసి మీడియాతో బండి సంజయ్? మాట్లాడారు. కాగా, బీజేపీ కార్యకర్తల కృషి, తపన్?సహకారం వల్లే తాను ఎమ్మెల్యేగా గెలిచానని మల్క కొమరయ్య తెలిపారు.

# పసుపు బోర్డు సెక్రటరీగా భవాని



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

నిజామాబాద్ నగరంలోని నేషనల్ పసుపు బోర్డు సెక్రటరీగా ఎన్-.భవానీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం పసుపు బోర్డు చైర్మన్- పల్లె గంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. 2017 ఐఏఎస్- బ్యాచ్-కు చెందిన ఆమె ఢిల్లీ నుంచి వచ్చారు. జక్రాన్-పల్లి మండలం మనోహరాబాద్-లోని పసుపు ఆధారిత పరిశ్రమను ఆమె పరిశీలించారు.ఆత్మ నిర్భర్- భారత్- స్కీమ్-లో భాగంగా రూ.3 కోట్ల వ్యయంతో రైతులు సంఘాలు ఏర్పడి నిర్వహిస్తున్న అనుబంధ పరిశ్రమలను చూసి ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కమ్మర్-పల్లి మండల కేంద్రంలోని టర్మరిక్- రీసెర్చ్- సెంటర్-ను సందర్శించి, సెంటర్- అందిస్తున్న సేవలను సైంటిస్ట్- మహేందర్-రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట స్పైస్- బోర్డు డిప్యూటీ డైరెక్టర్- సుందరేశన్-, తిరుపతిరెడ్డి ఉన్నారు.

# ధర్నాకు వెళ్తున్నా అంగన్వాడి టీచర్ల అక్రమ అరెస్టులు

**కరపత్రం నిజాంపేట్ 04.03.25**

నిజాంపేట మండల అంగన్వాడీ టీచర్లనుమంగళవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం పెంచాలని ధర్నాకు వెళ్తున్న క్రమంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం దారుణం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న వేతనాలే వస్తున్నాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన అంగన్వాడీ టీచర్లకు18 వేల వేతనాన్ని పెంచుతామని చెప్పి నేటికి నెరవేర్చలేదన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణశ్రీ, రేణుక, దుర్గేశ్వరి,మణెమ్మ,సుధా, సునీత, వీణ,రామలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులను డీఎం వేధిస్తుండు ..
# కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు కార్మికుల మొర

**తిప్పిరి గంగాధర్,కరపత్రం ప్రతినిధి**

ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కార్మికులను వేధిస్తున్న డిపో మేనేజర్ విశ్వనాథ్-ను సస్పెండ్ చేయాలని, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు పులగం తిరుపతి, ఆర్టీసీ కార్మిక సంఘం నేత కేఎస్ రావు డిమాండు చేశారు. సోమవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్-ను కరీంనగర్-లోని క్యాంప్-ఆఫీస్-లో కలిసి వినతి పత్రం అందజేసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆసిఫాబాద్ డిపోలో పనిచేస్తున్న కార్మికులపై మేనేజర్- పనిభారం పెంచి వేధింపులకు గురిచేస్తున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే సర్వీసులను నడిపితే మూడ్రోజుల పని దినాలుగా గుర్తించాల్సి ఉండగా రెండ్రోజులకు కుదించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో పనిచేయని మెషీన్-తో టెస్టులు చేస్తూ కార్మికులపై తప్పుడు నివేదికలు ఇచ్చి సస్పెండ్ చేయడం, సర్వీస్ నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు. రెండు సంవత్సరాల్లో 216 మంది కార్మికులను సస్పెండ్, రిమూవ్ చేశారని తెలిపారు. డీఎంను సస్పెండ్ చేయాలని, ఆర్-ఎంను ట్రాన్స్-ఫర్- చేయాలని కోరారు. ఇందుకు బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారని, ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారని ఏమాజీ తెలిపారు. బీజేపీ నేత కేశవరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోం..

**- హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాల గుర్తింపు రద్దు చేయాలి.**
**- ఆన్లైన్లో (టీజీబిఐఈ) వెబ్సైట్ ఓపెన్ చేయండి .హాల్ టికెట్ పొందండి.**
**- ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం.**

**కరపత్రం రామగుండం మార్చి, 04:**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పలు ఇంటర్మీడియట్ కళాశాలలు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న



విద్యార్థులకు కొన్ని ప్రైవేట్ కళాశాలలు హాల్ టికెట్స్ ఇవ్వకుండా మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇలాంటి కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని విద్యాధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ ప్రైవేటు కళాశాలల ఆగడాల గురించి ఇంటర్ బోర్డ్ కార్యదర్శి దృష్టికి సోమవారం రోజున ఏఐఎస్ఎఫ్ గా తీసుకపోవడం వల్ల సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు.ఇంటర్మీడియట్ హాల్ టికెట్స్ ఇవ్వలేదని విద్యార్థులు బాధపడవద్దని గూగుల్ లో టీజీబీఐ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్ , డేట్ అఫ్ బర్త్ అప్లోడ్ చేసి గెట్ హాల్ టికెట్ అని సర్చ్ చేసి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోగలరని ఆయన సూచించారు. హాల్ టికెట్ పై కళాశాలకు సంబంధించిన స్టాంపు లేకున్నా కూడా పరీక్ష రాసే అవకాశం ఇంటర్ బోర్డు కార్యదర్శి కల్పించారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ కళాశాలల తీరు మార్చుకొని విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వాలని , లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ కార్యదర్శి ఎల్కపల్లి సురేష్, కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, న్యాతరి పవన్, గాజుల వినయ్, బూడిద శ్రీపాద తదితరులు పాల్గొన్నారు.

4

# మల్కా కొమురయ్య గెలుపుపై నేతల హర్షం

**- స్వీట్లు పంచి నేతల సంబరాలు...**
**- తిప్పర్తి నికేశ్ ఆధ్వర్యంలో ర్యాలీకి భారీగా తరలివెళ్లిన నేతలు**

**కరపత్రం గన్నేరువరం మార్చి 4**

గన్నేరువరం,కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపు పట్ల గన్నేరువరం మండల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం గుండ్లపల్లి స్టేజి వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నికేశ్ మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీజేపీ ప్రభంజనం కొనసాగుతుందన్నారు. ఎన్నికలు ఏవైనా ప్రజలు బీజేపీ



కి పట్టం గట్టి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారు అని పేర్కొన్నారు. తాజాగా వెలువడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య గెలుపుతో ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని, మరోసారి నిరూపితమైందన్నారు. ఇదే ఒరవడి రాబోయే రోజుల్లో కొనసాగుతుందని నికేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీజేపీ పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**కరీంనగర్ తరలి వెళ్లిన నాయకులు..**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య భారీ మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో కరీంనగర్ లో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో గన్నేరువరం మండలం అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ అధ్వర్యంలో నాయకులు భారీగా తరలివెళ్లారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటుక శంకర్ విలాసాగరం రామచంద్రం, రాజిరెడ్డి ,కొలుపుల మహేందర్, అనిల్ రెడ్డి, పంబాల రాజశేఖర్, రామచంద్రం, సురేందర్, గాద వెంకన్న, గట్టు కిషన్, చంద్రశేఖర్, మండల సీనియర్ నాయకులు, కారియకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు.

**కరపత్రంజ గన్నేరువరం మార్చి 4**

గన్నేరువరం మండల కేంద్రంలో ఉన్న ఆయుర్వేదిక్ వైద్యశాలకు ఎప్పుడు చూసినా తాళం వేసే ఉంటుందని, దీంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర యువజన నాయకుడు సంపతి ఉదయ్ కుమార్ మంగళవారం ఆయుర్వేద వైద్యశాల ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా సంపతి ఉదయ్ మాట్లాడుతూ మంగళవారం మండల కేంద్రంలోని ఆయుర్వేద వైద్యశాలకు మధ్యాహ్నం రెండు గంటలకు సమస్యతో వస్తే ఆయుర్వేద దావకానకు తాళం వేసి ఉందని, ఆయుర్వేద వైద్య శాల ముందు సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశాడు.



సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, ఆయుర్వేద వైద్యానికి అలవాటు పడిన వృద్ధులు, సిబ్బంది లేక ఆయుర్వేద దవాఖాన మూసి ఉండడంతో రోగులు నానా ఇబ్బంది పడాల్సి వస్తుంది. అన్నారు. ఆయుర్వేద సిబ్బంది కోసం హాస్పిటల్ ముందు వృద్ధులు నిరీక్షించి తిరిగి వెళ్ళిపోతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నంత అధికారులు స్పందించి సమయపాలన లేని వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని ఆయుర్వేద వైద్యశాలకు డాక్టర్ ఇతర సిబ్బందిని సమకూర్చాలని సంపతి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశాడు.

# తీన్మార్ మల్లన్న వెంటనే రాజీనామా చేయాలి.

**- జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి.**

**కరపత్రం మెట్ పల్లి, మార్చి 4.**

తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్సీగా గెలుపొంది పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి బహిష్కరణకు గురైన చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న పార్టీ ఇచ్చిన పదవికి వెంటనే రాజీనామా చేసి నిజాయితినినిరూపించుకోవాలనిజగిత్యాల.జిల్లాసేవాదాల అధ్యక్షులు అందే మారుతి మంగళవారం బాపూజి డిమాండ్ చేశారు.పార్టీఇచ్చిన పదవిలో ఉంటూ అదే పార్టీ ముఖ్యమం త్రినివిమర్శించడంసిగ్గుచేటు అని అన్నారు. వెంటనే పదవికి రాజీనామా చేసి మళ్లీ ప్రజా తీర్పుకోరాలని అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ తో కుమ్మక్కైన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ బీసీల కోసం మొసలి కన్నీరు కార్చడం ప్రజలకు అర్థమైందని అన్నారు. అలా చేస్తే ప్రజలు క్షమించరని తెలియజేశారు. బీసీ వాదం



పేరిట మొసలి కన్నీరు కార్చి పబ్బం గడిపే ప్రయత్నం చేస్తే ప్రజలు ఉపేక్షించాలని వెంటనే రాజీనామా చేయకపోతే రానున్న రోజుల్లో భారీ మూల్యం చెల్లించక తప్పదని అందే మారుతి తెలియ జేశారు.